TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 355 గురువారం 6 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts






ఐటి చెల్లింపుదారులకు రేషన్ కట్

ప్రక్షాళన దిశగా కేంద్రం అడుగులు

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

## పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

### కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం



**ప్రయాగ్‌రాజ్,:** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు.మిగతాది 2లో...



## విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్..

సికింద్రాబాద్ పరిధిలోని సెక్షన్ విజయవాడ డివిజన్ లోకి!

సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను ఖరారు చేసిన భారత రైల్వే శాఖ

2లో

# 17.03 లక్షల మందికి రూ.1,126.54 కోట్లు

### ఎకరం వరకున్న రైతుల ఖాతాల్లో 'భరోసా' జమ

**నిర్ణీత కాల వ్యవధిలో**

**రైతులందరికీ భరోసా ఇస్తాం**

**గిట్టుబాటు ధరకు ప్రత్యేక చర్యలు**

**ఈ యాసంగిలోనూ సన్నాలకు**

**బోనస్ చెల్లింపు: మంత్రి తుమ్మల**

హైదరాబాద్, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఒక ఎకరం వరకు భూమి ఉన్న మొత్తం 17.03 లక్షల రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాల వ్యవధిలో రైతు భరోసా నిధులను జమ చేయడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన సందర్భంలో విడుదల చేసిన నిధులతో కలిపి బుధవారం వరకు మొత్తం రూ. 1,126.54 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఓ ప్రకటనలో వివరించారు. ఇప్పటికే రైతుబంధు కింద రూ. 7,625 కోట్లు, రుణమాఫీ పథకం కింద రూ. 20,616.89 కోట్లు, రైతు భీమా కింద రూ. 3,000 కోట్లు వ్యయం చేశామన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి మిగతాది 2లో...



# బిజెపికే మొగ్గు

న్యూఢిల్లీలో అన్ని సర్వేల్లోనూపగ్గాలు బిజెపికే

ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసిందిమిగతాది 2లో...



## తెలంగాణ టెట్ ఫలితాలు రిలీజ్

**ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు**

**ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగిత**

**ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరు**

**వీరిలో 42,384 (31.21 శాతం) మంది**

**అర్హత సాధించినట్లు అధికారుల వెల్లడి**

2లో

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

**పార్లమెంట్ వేదికగా**

**అబద్దాలు చెప్పిన రాహుల్**

**- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**-రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..**

హైదరాబాద్,ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. మిగతాది 2లో...



## అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దు : హైకోర్టు




2లో

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

**కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు**

**కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు**

**కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు**

**దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి**

హైదరాబాద్‌ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):

కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మిగతాది 2లో...




## గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

కోటి రూపాయాల నజరానా ప్రకటన



2లో

# పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

**(మొదటి పేజీ తరువాయి)**

సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్..

ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఏపీలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటయింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్) రైల్వే జోన్ ఏర్పాటును భారత రైల్వే శాఖ ఖరారు చేసింది. విశాఖ రైల్వే డివిజన్ ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో భాగం చేశారు. ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్ ను విశాఖ డివిజన్ గా మారుస్తారు. విశాఖ డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు దక్షిణ కోస్తా జోన్ లో ఉండనున్నాయి.




అంతేకాదు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కొండపల్లి-మోటుమర్రి సెక్షన్ ను విజయవాడ డివిజన్ లో విలీనం చేయనున్నారు. విజయవాడ శివార్లలోని కొండపల్లి ప్రాంతం సికింద్రాబాద్ డివిజన్ లో భాగంగా ఉంది. ఇకపై ఈ సెక్షన్ ను విజయవాడ డివిజన్లో భాగంగా పరిగణిస్తారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను మొత్తం 410 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొత్త ప్రత్యేక జోన్ ఏర్పాటుతో ఏపీలో రైల్వే సేవలు మరింత మెరుగు పడనున్నాయి. ప్రాంతీయ ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తయారు చేయనున్నారు.

# బిజెపికే మొగ్గు

**(మొదటి పేజీ తరువాయి)**

. కానీ చాణక్య స్టాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్టాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

# తెలంగాణ టెట్ ఫలితాలు రిలీజ్

**ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు**

**ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగిత**

**ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరు**

**వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హ త సాధించినట్లు అధికారుల వెల్లడి**

ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):



తెలంగాణ టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ కార్యదర్శి యోగిత ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరయ్యారు. వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, తెలంగాణ టెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. 1 నుంచి 5 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే అభ్యర్థులు పేపర్-1ని... 6 నుంచి 8 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే వారు పేపర్-2ను ఎంపిక చేసుకుంటారు. ఇక టీచర్ ఉద్యోగాల భర్తీ సయమంలో టెట్‌లో సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారనే విషయం తెలిసిందే. ఇకపై ప్రతి సంవత్సరం టెట్‌ను నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రకటించింది.

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

**(మొదటి పేజీ తరువాయి)**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్టాల్లోన్రూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన



కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు.



10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

**కోటి రూపాయాల నజరానా ప్రకటన**



హైదరాబాద్,ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# 17.03 లక్షల మందికి రూ.1,126.54 కోట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.14,893 కోట్లతో 20,11,954 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతు ధరతో సేకరించామన్నారు.

పత్తి పంటను పూర్తిగా సేకరించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరామని తెలిపారు. మరో రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసళ్లు, కందులు వంటి పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరలకు సేకరించామని వివరించారు. ఈసారి రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, ఈ ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరిస్తున్నామన్నారు. గత యాసంగిలో రూ.10,547 కోట్లతో 48.06 లక్షల మెట్రిక్ టన్నులు, ఖరీఫ్ సీజన్‌లో రూ.12,178.97 కోట్లతో 52.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని పేర్కొన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి కొనుగోలు చేశామని, దీనికి రూ.1,154 కోట్లు వ్యయం చేశామని తెలిపారు. ఈ యాసంగిలో కూడా సన్నాలకు బోనస్ కొనసాగిస్తామని వివరించారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా, విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎరువుల కేటాయింపు విషయంలో ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. తమ ప్రభుత్వానికి రైతే మొదటి ప్రాధాన్యమని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామని తెలిపారు.

# అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దు : హైకోర్టు

ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):



మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావుకు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ నెల 12వ తేదీ వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. హరీశ్‌రావును అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు బుధవారం మరోసారి పొడిగించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

# మత్తు పదార్థాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**- ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్**




హైదరాబాద్/జనవరి 5(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో 2కే రన్ కార్యక్రమం చేపట్టబోతున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి చెందిన ప్రచార పోస్టర్ ను తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్ట్ సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 2 కిలోల ఎండు గంజాయి పట్టివేత

**- ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్**

ఐనవోలు/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): మండలంలోనిపంతిని గ్రామంలో ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ వైపు నుంచి వస్తున్న ఒక నెంబర్ లేని ద్విచక్రవాహన దారులు వాహన తనిఖీ చూసి బైక్ ను వెనకకు తిప్పుకొని వేగంగా వెళ్లడం ప్రారంభించారు. ఆ వాహనంపై ఇద్దరు వ్యక్తులు ఉండగా అందులో ఒక వ్యక్తిని, బైక్ పట్టుకుని విచారించగా పెండ్యాల అక్షయ్ 19సం: అనే యువకుని వద్ద సుమారు 50 వేల రూపాయల విలువగల 2 కిలోల ఎండు గంజాయి లభ్యమైందని తెలిపారు. నేరస్థుని వద్దనుంచి గంజాయితో పాటు సెల్ ఫోన్, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన యువకునిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# పల్లె పోరు కి ఓటర్ సిద్ధం






కల్లూరు/ఫిబ్రవరి5(జర్నలిస్ట్ వార్త):
పేరువంచ గ్రామ పంచాయితీ పల్లె పోరు కి ఓటర్ సిద్ధంగా ఉన్నట్లు కల్లూరు మండలంలోని పేరువంచ పంచాయితీ కార్యదర్శి కందాల రాజు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ తెటలంగాణలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎప్పుడైనా ఉండవచ్చనే విష్యం అందరికి తెలిసిన విష్యమే,
అధికార యంత్రాంగం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేయగా, తాజాగా కొత్త పేర్లను వార్డుల వారీగా సేకరించి వాటర్ లిస్ట్ అంతా సిద్ధం చేసినట్లు వివరించారు. 2024-2025 ఓటర్ లిస్ట్ లో ఏమైనా అభ్యంత రాలు ఉన్నట్టు ఉంటే పంచాయితీ కార్యలయం లో రికార్డ్ ఏర్పాటు చేసి సవరణ కోసం అవకాశం ఇచ్చినట్లు పంచాయితీ కార్యాలయం నందు నోటిస్ అంటించడం జరిగింది. రికార్డ్ లో సవరణ కోసం రాసిన పేర్లు సవరణ చెయ్యడం జరిగింది ఇప్పుడు ఓటర్ లిస్ట్ ప్రకారం గ్రామం పంచాయితీ లో మొత్తం 2368 ఓటర్ ల సంఖ్య ఉంది. వీరిలో పురుషులు సంఖ్య 1146 కాగా మహిళలు సంఖ్య 1222 ఉన్నట్లు తెలిపారు. ఇక గ్రామం పంచాయితీ లో మొత్తం వార్డు ల సంఖ్య 11 కాగా కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ కి సంబందించిన వార్డు 1 కలుపుకొని మొత్తం వార్డు ల సంఖ్య 12.అని తెలిపారు. మొదటి వార్డు లో మొత్తం 201 ఓటర్ లు అందులో పురుషులు సంఖ్య 100,మహిళల సంఖ్య 101.రెండవ వార్డు లో 202 ఓటర్ లు కాగా అందులో 100పురుషులు, 102 మహిళలు. మూడవ వార్డు లో 195 అందులో పురుషులు 95,మహిళలు 100. నాల్గవ వార్డులో 203 పురుషులు 93,మహిళలు 110.ఐదవ వార్డు లో 201ఓటర్ లు కాగా పురుషులు 94,మహిళా ఓటర్ లు 107.అరువ వార్డు లో 202 పురుషులు సంఖ్య 99,మహిళలు సంఖ్య 103,ఏడవ వార్డు లో మొత్తం 189 కాగా పురుషులు 90,మహిళలు 99.ఎనిమిది వ వార్డు లో 202 ఓటర్లు కాగా పురుషులు 98,స్త్రీలు సంఖ్య 104, తొమ్మిదవ వార్డు లో 187 ఓటర్ కాగా పురుషులు 95,స్త్రీలు 92, పదివ వార్డు లో మొత్తం 195ఓటర్ ల సంఖ్య ఉండగా పురుషులు 94,మహిళలు 101, పదకొండు వ వార్డు లో 187 ఓటర్ సంఖ్య లో పురుషులు 99,స్త్రీలు సంఖ్య 88, పన్నెండు వ వార్డులో మొత్తం 184ఓటర్ లు కాగా పురుషులు 84,మహిళలు 100కాగా నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారి సంఖ్య స్త్రీ మరియు పురుషులు 20 ఓటర్ ల వరుకు వచ్చింది ఇవి మొత్తం కలిపి గ్రామం పంచాయితీ లో 2368 ఓటర్ ల సంఖ్య ఉన్నట్లు పంచాయితీ కార్యదర్శి తెలియ జేశారు. ఇక అసలు విష్యానికి వస్తే ఎప్పుడు ఎన్నిక లు జరిగిన అధికార పార్టీ, ప్రతి పక్ష పార్టీ అభ్యర్థులు ఎన్నికల పోరులో నిలవడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎప్పుడు ఎన్నికలు నోటిఫికేషన్ కోసం వేచి చూడాల్సిందే మరి.



-కందాల రాజు

# నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):
నులి పురుగుల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని విసి సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1810 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 1 సంవత్సరం పిల్లలు మొదలుకొని19 సంవత్సరాల లోపు ఉన్న 1,81,807 మంది పిల్లలందరికీ ఈ నెల 10వ, తేదీన తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. అందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 10వ, తేదీన మాత్రలు వేయని వారికి తిరిగి ఫిబ్రవరి 17న వేయాలని ఆదేశించారు. ఈ నెల 10న అనారోగ్యంతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని ఈనెల 17తేదీన వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం సమస్య ఉపశమనం కలిగి పిల్లల్లో చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణలోనే పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కలెక్టర్ అన్నారు.1 సంవత్సరము నుండి 2 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలి, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగేలా చూడాలని అన్నారు. ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు , స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో అవగాహన కల్పించి, జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో గంజాయి పట్టివేత



రాయపర్తి/ ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం 2.5 కేజీల గంజాయిని,ఒకరి నీ అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ కొంగ శ్రవణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సిబ్బందితో మండల కేంద్రంలోనీ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఖమ్మం నుండి వరంగల్ కు వెళ్తున్న లారీ ని తనిఖీ చేయగా లారీలో ఉన్న వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న కవర్ లో రెండున్నర కిలోల ఎండు గంజాయి లభించింది.నిందితుడు లచ్చిపేట గ్రామం భూధాన్ తాలూకా, మల్కన్ గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లాబ్ బిస్వాస్ అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.పట్టు బడిన గంజాయి విలువ సుమారు 67 వేల రూపాయలు ఉంటుందని అన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): గౌడ సంఘం మండల అధ్యక్షుని గా ఎన్నికైన మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సోమయ్య ను బుధవారం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అధ్యర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పులి సోమయ్య గత 40 సంవత్సరాలనుండి ప్రజల కు సేవ చేస్తు ఒక నిబద్ధత కలిగిన నాయకుని గా వుంటున్నారని అన్నారు, రాబోయే రోజులలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని అకాక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్,కర్ర రవీందర్ రెడ్డి,సోమేశ్వర్ రావు,సత్యనారాయణ రావు,ఉపేందర్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ జువెలర్స్,పాన్ బ్రోకర్స్ షాప్ ను ప్రారంభించిన ఎర్రబెల్లి



రాయపర్తి/ ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ జువెల్లర్స్,పాన్ బ్రోకర్స్ షాప్ ను బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, భూక్యా బద్రు నాయక్, పోగులకొండ వేణు, ముద్రబోయిన సుధాకర్,కొమ్ము రాజు, ఉబ్బని సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆయన చిత్ర పటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన గాధరి యాకయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థవ దేహానికి సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రైతు బంధు మాజీ అద్యక్షుడు ఆకుల సురేందర్ రావు,పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఉపస్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ చేడుపాక కుమార్,వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ పాఠశాలల్లోని అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీసి సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ పథకాల కింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, మరమ్మత్తు పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల అభివృద్ధి నిమిత్తం కోటి 38 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన14 పనులు వివిధ పురోగ దశల్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా సర్వ శిక్షణ అభియాన్ పథకం కింద 3 కోట్ల రూపాయల వ్యయంతో 12 ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ లాబరేటరీల ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తల్లాడ/పిబ్రవరి5(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల కేంద్రంలోఎస్సీ వర్గీకరణకు అంగీకరిస్తూ బిల్లు పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు బీసీ సెల్ మండల అధ్యక్షులు గోగుల రాఘవ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో కులగణలో బీసీలకు 42 శాతం ప్రాధాన్యత ఇచ్చి, ఎస్సి వర్గీకరణ కు ఆమోదం తెలిపినందుకు రేవంత్ రెడ్డి చీరపటానికి పాలాభిషేకం చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ దన్నారు. బీసీ కుల గణన,, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినందుకు బడుగు బలహీనవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు, కాప సుధాకర్ మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి ,రాయల రాము ,కిరణ్, అజయ్, ప్రసాద్, ఆనందరావు, నరసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులు అరెస్టు అప్రజాస్వామికం

## - సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు




తల్లాడ/పిబ్రవరి5(జర్నలిస్ట్ వార్త): మాజీ సర్పంచులు అరెస్టు అప్రజా స్వామికంమని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల జేఏసీ నిర్ణయం మేరకు హైదరాబాదు బయలుదేరిన తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచులను ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. సర్పంచులు పదవీకాలం ముగిసి 13 నెలలు అయినా ఇంతవరకు వారు అనేక చోట్ల అప్పులు తెచ్చి గ్రామపంచాయతీకి అభివృద్ధికి వెచ్చించిన నిధులను విడుదల చేయాలని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించకపోగా నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే సమస్యలను జటిలం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబాని పరామర్శించిన

## ఎమ్మెల్సీ తాతమదు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య .



తల్లాడ/పిబ్రవరి5 (జర్నలిస్ట్ వార్త):తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామపంచాయతీ గూడూరు గ్రామానికి చెందిన కళ్యాణపు సాంబశివరావు, మృతి చెందాగాబుధవారం ఎమ్మెల్సీ తాతమదు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య లు వారి పార్థివదేహాన్ని కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరితోపాటు మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ,బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రెడ్డెం వీరమోహనరెడ్డి ,దుగ్గిదేవర వెంకటలాల్ , ఆత్మ మాజీ డైరెక్టర్ కేతినేని చలపతిరావు ,మాజీ సర్పంచ్ బుద్ధి సాగరం ,మువ్వా మురళీధరరావు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- వంచనగిరి ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీ
- ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్











**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందిస్తున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని, 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి, ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతీ సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.

# పేకాట స్థావారం పై పోలీస్ ఆకస్మిక దాడి

## -ఎస్సై డీ హరిత



కల్లూరు/ఫిబ్రవరి5(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలంలోని పేకాట స్థావారం పై స్థానిక పోలీస్ లు ఆకస్మికంగా దాడులు చేశారు. బుధవారం ఎస్సై హరిత మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు గనియ తండా గ్రామ శివారు గల ఎన్ఎస్పి కెనాల్ వద్ద పేకాట ఆడుతున్న వారిని అదుపులో కి తీసుకున్నట్లు తెలిపారు. కల్లూరు గ్రామానికి చెందిన బండి రవి తండ్రి లేటు కృష్ణయ్య, పత్తి బాలయ్య తండ్రి వెంకన్న ,గొడ్ల వీరబ్రహ్మం తండ్రి నాగేశ్వరరావు, గుండ్ర అబ్రహం తండ్రి వెంకటేశ్వర్లు, ఇనుపనూరి మహేష్ తండ్రి నాగయ్య , అను వారిని పట్టుకొనగా ఆర్టీసీ నాగేశ్వరరావు,వెంగళరావు అను వ్యక్తులు పారిపోయినారని పట్టుకున్న ఐదుగురు వద్ద 9040/- డబ్బులను ఒక టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబంది ఉన్నారు.

# నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య




**హనుమకొండ/ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 10వ, తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ(నట్టల నివారణ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ 100 శాతం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సర%శీ% నుండి 19 సంవత్సరం లోపు వయసు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరికీ అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం, నీరసంగా ఉండటం రక్త హీనతతో చదువుపై శ్రద్ద చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలా వ్యాపిస్తాయి? ఆరోగ్యంపై వాటి ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎంలు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17వ, తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని ఉన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్సరం నుండి 2 సంవత్సరం వరకు సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరం వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని సూచించారు. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్సిలలో పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటి చెల్లింపుదారులకు రేషన్ కట్

## ప్రక్షాళన దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన లబ్దిదారుల్లో అనర్హులను గుర్తించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారుల వివరాలను ఆహార మంత్రిత్వ శాఖతో ఐటీ విభాగం పంచుకోనుంది. తద్వారా ఏరివేత ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చెల్లించని వారికి పీఎంజీకేఏవై కింద పేద కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత రేషన్ అందిస్తున్న విషయం తెలిసిందే. 2024 జనవరి 1 నుంచి ఐదేళ్ల పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందించేందుకు కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.1.97 లక్షల కోట్లు వెచ్చించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తాజా బ్జడెట్లో రూ.2.03 లక్షల కోట్లను ప్రతిపాదించింది. దేశంలో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇందులో కొందరు అనర్హులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో అనర్హుల ఏరివేతకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తాజాగా ఓ ఆఫీసు ఆర్డర్ను జారీ చేసింది. ఇందులో భాగంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్.. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహారం, ప్రజా పంపిణీ విభాగం జాయింట్ సెక్రటరీతో సమాచారాన్ని పంచుకోనుంది. ఆధార్, పాన్, మదింపు సంవత్సరం వివరాలను సమర్పిస్తే.. నిర్ణీత మొత్తం కంటే ఆదాయం కలిగిన వారు ఉన్నవారి డేటాను డీజీఐటీ సిస్టమ్స్ అందిస్తుంది. అనర్హుల వివరాల గుర్తింపులో ఈ డేటా కీలకం కానుంది. ఈ గుర్తింపు పూర్తయ్యాక కేంద్రం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.


# కొంపముంచుతున్న ఏఐ

## మాధవన్‌కు అనుష్క ఫోన్





వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.




## త్వరలో మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

## కుంభమేళాలో సంయుక్త మీనన్



ప్రస్తుతం హీరోయిన్ సెంట్రిక్ మూవీలో నటిస్తున్న సంయుక్త ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కూడా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించింది. పుణ్య స్నానం ఆచరించిన ఫొటోను సోషల్ మీడియాలో సంయుక్త మీనన్ పంచుకుంది. జీవితానికి మించిన విశాలతను మనం చూసినప్పుడు... జీవితం తన అర్ధమేమిటో వెల్లడిస్తుందని సంయుక్త పోస్ట్ చేసింది. కుంభమేళాలో పవిత్ర గంగా నదిలో స్నానం చేస్తున్నప్పుడు తన మనసు మరింత తేలికపడిందని తెలిపింది. సినిమాల విషయానికి వస్తే... తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ మూవీలో సంయుక్త నటిస్తోంది. ఈ సినిమాకు రానా దగ్గుబాటి క్లాప్ కొట్టారు.





'ఆషికీ' ప్రాంచైజీ నుంచి థర్డ్ ఇన్ స్టాల్ మెంట్ రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ నటిస్తుండగా అనురాగ్ బసు తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాంచైజీలో హీరోయిన్ అత్యంత కీలకమైన నేపథ్యంలో ఆ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లు దీపికా పదుకొణే..కత్రినా కైఫ్ లాంటి భామల్ని పరిశీలించారు. కానీ చివరి నిమిషంలో వాళ్లకంటే కొత్త నటి అయితే బాగుటుందని యువ నటి ఆకాంక్ష శర్మని అనుకుని చివరిగా ఆ ఛాన్స్ త్రిప్తీ డిమ్రీకి ఇచ్చారు.ఆకాంక్ష కంటే త్రిప్తి అయితే కార్తీక్ కి పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుందని అనురాగ్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడు. త్రిప్తీ కూడా ఒకే చెప్పింది. అయితే ఇప్పుడీ ప్రాజెక్ట్ నుంచి త్రిప్తీ డిమ్రీ ఎగ్జిట్ అయింది. పిలిచి మరీ అవకాశం ఇస్తే ఎగ్జిట్ అవ్వడంతో అనురాగ్ కాస్త అసంతృప్తిగానే ఉన్నాడు. ఎందుకు తప్పుకుందో తనకే తెలియాలనేసాడు. దీంతో డేట్లు సర్దుబాటు కాకపోవడంతోనే ప్రాజెక్ట్ వదులుకున్నట్లు చిత్ర వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం త్రీప్తీ డిమ్రీ బాలీవుడ్ లో %-%ధడక్ 2%-% లో నటిస్తోంది. దీంతో పాటు మరో చిత్రానికి కూడా అగ్రిమెంట్ చేసుకుంది. అయితే ఈ రెండు సినిమాలకు ఏక కాలంలో షూటింగ్ కి హాజరవుతుంది. ఇదే సమయంలో %-%ఆషీకీ -2%-% షూట్ కూడా ప్లాన్ చేస్తున్నారుట. దీంతో ఒకే సమయంలో మూడు సినిమా షూటింగ్ లకు హాజరు కావడం సాధ్యం కకాపోవడంతోనే అమ్మడు ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది.మూడేళ్ల క్రితం అవకాశం ఎప్పుడొస్తుందా? అని ఎదురు చూసే బ్యూటీ ఇప్పుడు ఆషీకీ లాంటి గొప్ప చిత్రంలో నటించే ఛాన్స్ వచ్చినా? వదులుకుందంటూ నెటి జనులు పోస్టులు పెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనురాగ్ త్రీప్తిని ఏరికోరి మరీ తీసుకున్నాడు. ఎంపిక చేసిన తర్వాత త్రిప్తీ డిమ్రీని తొలగించారనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. వాటిని మీడియా ముందుకొచ్చి మరీ అనురాగ్ ఖండిచాడు. ఆమెపై జరిగిన నెగిటివ్ ప్రచారాన్ని ఖండించి మద్దతుగా నిలిచాడు. కానీ చివరికి ఆయనకే హ్యాండ్ ఇచ్చిందీ బ్యూటీ.

## డైరెక్టర్ కి హ్యాండ్ ఇచ్చిన బోల్డ్ బ్యూటీ!

## రోలెక్స్ వర్సెస్ ఢిల్లీ.. ఇద్దరూ ఇద్దరే బ్రో



రోలెక్స్ వర్సెస్ ఢిల్లీ.. ఇద్దరూ ఇద్దరే బ్రో. కలిసి మొదలుపెట్టారు.. కలిసే ఎదిగారు.. కలిసి చాలా విజయాలకు బాటలు వేసారు. ఇండస్ట్రీలో ఈ అన్నదమ్ముల స్టైలే వేరు. ఇద్దరూ మాస్ యాక్షన్ సినిమాలతో అదరగొట్టేస్తున్నారు. మళ్లీ ఏదో ఛాలెంజ్ కి రెడీ అవుతున్న ఈ బ్రదర్స్ ఇంతకీ ఎక్కడికి వెళుతున్నారు? ది గ్రేట్ సూర్య, అతడి సోదరుడు కార్తీ.. ఒకే విమానంలో కలిసి ప్రయాణిస్తుంటే, అభిమానులు ఆ ఇద్దరూ ఎక్కడికి బయల్దేరారు? అంటూ ఆరాలు తీస్తున్నారు. కలిసి బయల్దేరారు.. ఏంటి బ్రో.. ఏదో మాస్టర్ ప్లాన్ తో వెళుతున్నట్టున్నారు? పెద్ద స్కెచ్ ఏదో వేసినట్టే ఉన్నారు! అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. అన్న సూర్య లానే ఛాలెంజింగ్ పాత్రల్లో నటిస్తూ కార్తీ ఇటీవల బ్లాక్ బస్టర్లు అందుకుంటున్నాడు. అతడు నటించిన ఖైదీ ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు కార్తీ ఈ సినిమా సీక్వెల్ కోసం రెడీ అవుతున్నాడు. తన ఢిల్లీ పాత్రకు కొనసాగింపు సవాల్ ఎలా ఉంటుందో తెరపై చూడాలి. అంతకుముందే కార్తీ వా వాతియార్, సర్దార్ 2 చిత్రాలతో అభిమానుల ముందుకు రానున్నాడు. అదే సమయంలో సూర్య రెట్రో చిత్రీకరణ ముగించి, తన రోలెక్స్ పాత్రలో నటించేందుకు ప్రిపరేషన్ లో ఉన్నాడు. లోకేష్ కనగరాజ్ కూలీ (రజనీ) సినిమాని పూర్తి చేసి సూర్యతో షెడ్యూళ్లను ప్లాన్ చేస్తాడని టాక్ ఉంది. విక్రమ్ సినిమా క్లైమాక్స్ లో క్రూరుడైన రోలెక్స్ పరిచయం ఆశ్చర్యపరిచింది. కొనసాగింపు భాగంలో సూర్య భారీ సర్ ప్రైజ్ ఇస్తాడని అభిమానులు భావిస్తున్నారు. తాడిని తన్నేవాడొకడుంటే, వాడి తలదన్నేవాడొకడుంటాడు! అని రోలెక్స్ నిరూపిస్తాడు. జస్ట్ వెయిట్...!

## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

